క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక


వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో పలువురు టీడీపీ నాయకులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పాలనకు మద్దతు పలుకుతూ మంగళవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, పెద్ద బయన్న, చిన్న బయన్న, ప్రసాద్, రాజు, రాజశేఖర్, కదిరప్ప, నాగేష్‌ను రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వర్గాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందజేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, మార్కెట్‌యార్డు వైఎస్ చైర్మన్ మూలి వెంటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు జాబితా సవరణ


ఓటరు జాబితా పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మంగళవారం తిలక్‌నగర్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఓటర్ల నుంచి అభ్యంతరాలు, మార్పు, చేర్పుల వివరాలను సేకరించాలన్నారు. ఏదైనా సందేహాలుంటే సంబంధిత అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

మొహర్రం ప్రశాంతంగా జరుపుకోండి


తలారిచెరువు గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ గంగయ్య

తాడిపత్రి అర్బన్: గ్రామాల్లో మొహర్రం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డీఎస్పీ సీఎం గంగయ్య ప్రజలకు సూచించారు. మంగళవారం ఊరుచింతల, తలారిచెరువు గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ట్రబుల్ మాంగర్స్‌తో మాట్లాడారు. వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ సమయమనం పాటించాలని ప్రజలను కోరారు. డీఎస్పీ వెంట రూరల్ ఎస్‌ఐ మహ్మద్ గౌస్ ఉన్నారు.

ఘర్షణలో ఆలయ కమిటీ సభ్యుడికి గాయాలు


గాయపడిన వెంకటేశ్వర్లు

గుత్తి రూరల్: బాచుపల్లి గ్రామ శివారులోని బాట సుంకులమ్మ ఆలయం వద్ద మురుగుదొడ్ల నిర్మాణ విషయంలో మంగళవారం ఘర్షణ జరిగి ఆలయ కమిటీ సభ్యుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు తెలిపిన వివరాలు.. బాట సుంకులమ్మ ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లను నిర్మించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగానే మంగళవారం జేసీబీతో గుంతలు తవ్వారు. అయితే ఆలయ ఆవరణలో తనకు తెలియకుండా మరుగుదొడ్లను ఎలా నిర్మిస్తారని ఆలయ కమిటీ సభ్యుడైన వెంకటేశ్వర్లు ఇతర సభ్యులను ప్రశ్నించి పనులు నిలిపివేయాలని గొడవకు దిగాడు. దీంతో మాటా మాటా పెరిగి నారాయణస్వామి, అంజినప్ప, రామాంజనేయులు అనే ముగ్గురు వెంకటేశ్వర్లును కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడ్డ వెంకటేశ్వర్లును వెంటనే గుత్తి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్‌గా ఏకాంబరం


ఉత్తర్వులు అందుకుంటున్న ఏకాంబరం

పెద్దవడుగూరు : స్వచ్ఛభారత్ మిషన్–2 పెద్దవడుగూరు మండల కో ఆర్డినేటర్‌గా సత్తారు ఏకాంబరం నియమితులయ్యారు. మంగళవారం ఎంపీడీఓ కుళ్లాయిస్వామి ఉత్తర్వులు అందజేశారు. స్వచ్ఛభారత్ మిషన్‌కు ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఏకాంబరం కోరారు. ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడం కోసం పని చేస్తానన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నవతర్నాల పథకాల ద్వారా గడప గడపకూ సంక్షేమ పథకాలను అందించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మంగళవారం చిన్నయక్కలూరులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకూ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు నాలుగేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఆయప కోరారు. గత ప్రభుత్వంలో రాజకీయ పలుకుబడి ఉన్నవారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవన్నారు. ప్రస్తుతం అర్హులందరికీ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలోని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని స్వయంగా తెలియజేయవచ్చన్నారు. గతానికి నేటికి తేడాను గుర్తించారా అని పలువురిని ఆయన ప్రశ్నించగా గత ప్రభుత్వంలో చాగల్లు ప్రాజెక్టులో చుక్కనీరులేక బోరుబావుల్లో నీరు అడిగంటిపోయాయని నేడు నీరు పుష్కలంగా ఉండడంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీపీ వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, ముచ్చుకోట అమర్‌నాథ రెడ్డి, చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, జూటూరు ఎంపీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి, స్థానిక నేతలు ఓబిరెడ్డి, నారాయణప్ప, శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పెద్దపప్పూరు సచివాలయం–1 పరిధిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

చాగల్లు ప్రాజెక్టు సందర్శన


ప్రాజెక్టులోని నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: చాగల్లు ప్రాజెక్టును మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ప్రాజెక్టులో నీటి నిల్వను పరిశీలించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఎంతమేర నీరు ఉందని అక్కడి సిబ్బందిని అడిగారు. 0.93 టీఎంసీల నీరు నిల్వ ఉందని సిబ్బంది తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో జూటూరు పెన్నానదిపై నిర్మిస్తున్న కాజ్ వే పనులు పూర్తవుతాయని, తద్వారా పరిసర గ్రామాల ప్రజలకు దూరభారం తగ్గుతుందని పేర్కొన్నారు.

దేశంలోనే గొప్ప పుణ్య క్షేత్రం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి


గూగూడు కుళ్లాయిస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల: మతసామరస్యానికి ప్రతీకగా గూగూడు కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు దేశంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా నిలిచాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వారు గూగూడు కుళ్లాయి స్వామి,ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. మొదటగా గ్రామానికి చేరుకున్న వారికి గ్రామస్తులు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలు వేరుకాదు అందరూ ఒక్కటేనంటూ సోదర భావం చాటే గొప్ప పుణ్య క్షేత్రం గూగూడన్నారు. ఇక్కడ హిందూవులు పీర్లను, ముస్లిలు ఆంజనేయ స్వామిని కొలుస్తారన్నారు. అంతా కలిసి మెలిసి స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరపడం సంతోషకరమన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తాదులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, సర్పంచు రమణకుమారి, కో–ఆప్షన్ షాబీరా, ఎంపీటీసీ రాజారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, అర్చకులు హుసేనప్ప, గోపాల్, శివయ్య, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

భూ పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక

గుంతకల్లు రూరల్: ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. అందులో భాగంగా మండల వ్యాప్తంగా 200 మందికి పైగా రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ రాము తెలిపారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిన అనంతరం 107 మంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించామన్నారు. వీరిలో ఎస్సీలు 21, ఎస్టీలు 03, బీసీలు 72, మైనార్టీలు 07, ఓసీలు నలుగురు ఉన్నారన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు 144.39 ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుత్తి రూరల్: రజాపురం డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ ఉషారాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ గ్రూప్‌లో ఎస్సీలకు రెండు, ఎస్టీలకు రెండు సీట్లు, బైపీసీలో ఎస్టీలకు ఒక సీటు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నా ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 360కి పైగా మార్కులు వచ్చిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. బుధవారం సాయంత్రం 4 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బోర్డులు ఏర్పాటు చేయాలి

గుత్తి: గుత్తి కోట చరిత్ర అందరికీ తెలిసేలా పురావస్తు శాఖ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్పీఎస్(రాయలసీమ విమోచన సమితి) అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి కోరారు. గుత్తి కోటను మంగళవారం ఆయన ఆర్పీఎస్ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు కోటపై విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.అన్ని సదుపాయలు కల్పిస్తే కోటను సందర్శించే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఆర్పీఎస్, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు జ్ఞానేశ్వర్ రెడ్డి, సురేంద్ర, చెన్న కేశవులు, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

బుక్కరాయసముద్రం: సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలో జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పక్కాగా చేపట్టాలని సూచించారు. ఈఓఆర్డీ దామోదరమ్మ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన దోషులను శిక్షించాలి

శింగనమల: మణిపూర్‌లో మహిళలపై అతికిరాతకంగా ప్రవర్తించిన వారిని శిక్షించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం శింగనమలలో ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ దోషులను ఉరి తీయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి రామాంజనేయులు, పెద్దయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పెద్దవడుగూరు : మండల కేంద్రం సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.11,140 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నిత్యావసరాల అందజేత

గుంతకల్లుటౌన్: పట్టణంలోని బీఎస్ఎస్ కాలనీలో ఉన్న అమృత వర్షిణి బాలకళ్యాణ ఆశ్రమానికి ఇన్నర్‌వీల్ క్లబ్ వారు నిత్యావసర సరుకులను అందజేశారు. పిల్లలకు అన్నదానం చేశారు. అనంతరం ఆశ్రమంలోని బాలురకు క్రీడాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్లబ్ అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి వరలక్ష్మి, సభ్యులు వర్షకార్యా, రాజ్యలక్ష్మి, జ్యోతి ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 19వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించారు. ఇంటింటా చెత్తసేకరణ గురించి ప్రజలతో ఆరాతీశారు. వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తామని చెప్పారు. తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డు ఇన్‌చార్జ్ బ్రహ్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

పెద్దవడుగూరు : మండలంలోని రేషన్‌షాపుల డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిణి శోభారాణి పేర్కొన్నారు. మంగళవారం మిడుతూరులో ఆమె పర్యటించారు. ఇటీవల మిడుతూరుకుచెందిన ఓబిలేసు అనే వ్యక్తి గ్రామంలో ఎండీయూ ఆపరేటర్ ద్వారా రేషన్ సరఫరా కాలేదని ఫిర్యాదు చేయడంపై విచారణ చేపట్టారు. తహసీల్దార్ నాగభూషణ, డీటీ వెంకటేశ్వరమ్మ, పామిడి సీఎస్‌టీడీ శ్రీరాములు, ఆర్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన పీర్లు


పూజలందుకున్న బారే హిమామ్ పీర్లు

గుత్తి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పీర్ల మకాన్లలో మంగళవారం పీర్లు కొలువు దీరాయి. వాసవీ బజారులో పవిత్రమైన బారే హిమామ్ పీర్లు, బొడ్డు పీర్లు, పగ్గాల పీర్లు కూడా కొలువు దీరాయి. ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు చక్కెర చదివించారు. మొహర్రంలో భాగంగా బుధవారం చిన్న సరిగెత్తు, శుక్రవారం పెద్ద సరిగెత్తు, శనివారం పీర్లు జలధి(ఏటికి) కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో పీర్లమకానంలో మంగళవారం పీర్లు కొలువుదీరాయి. సోమవారం రాత్రి పీర్ల పెట్టెను గ్రామంలో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాములను దర్శించుకున్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

గుత్తి: విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. అయితే అల్లర్లకు పాల్పడతారే నెపంతో పలువురు ఏఐఎస్ఎఫ్ నాయకులను మధ్యాహ్నం సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీ కత్తుపై వదిలిపెట్టారు. నాయకులు కిరణ్, సురేంద్ర, హరిందర్, రమేష్, పవన్, సుదర్శన్, గోపిచంద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో గ్రామ స్వరాజ్యం


చెర్లోపలి గ్రామ సచివాలయం వద్ద శిలఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: జాతి పిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సాధ్యమైందని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని చెర్లోపల్లి, మడ్డిపల్లి, కుమ్మనమల, మడుగుపల్లి గ్రామాల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు రాని వారిని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి వారికి అవసరమైన ధ్రువీకరణ ప్రతాలను ఉచితంగా అందించామన్నారు. సంక్షేమ పాలన కోసం జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాఘవరెడ్డి, జెడ్పీటీసీ సువర్ణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, నాయకులు నాగార్జునరెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కేశవనాయుడు, నాగేశ్వరరెడ్డి, కేశవరెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్, రమణా యాదవ్, మాబూసహెబ్, నాగేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

28న ఐద్వా ఆధ్వర్యంలో బస్సుయాత్ర

గుంతకల్లుటౌన్: దేశంలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి ఆగస్టు 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఐద్వా పట్టణ కార్యదర్శి బి.జ్యోతి తెలిపారు. మంగళవారం సీఐటీయూ కాలనీలో బస్సుయాత్ర కరపత్రాలను ఆమె విడుదల చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై హత్యలు, అత్యాచారాలు, హింసాకాండ పెరిగిపోయిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. హింస, అశ్లీలత, అసమానతలను ప్రేరేపించే టీవీ సీరియల్స్, చిత్రాలు, ఇంటర్నెట్ కార్యక్రమాలను నిషేధించాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా నేతలు శశికళ, లావణ్య, శాంతి, సుగుణ, రజియా, విజయా తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగలో యాజమాన్య పద్ధతులు పాటించండి

గుత్తి రూరల్: రైతులు వేరుశనగ సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలని ఏఓ ముస్తాక్ అహ్మద్ ఖాన్ సూచించారు. మంగళవారం లచ్చానుపల్లి గ్రామంలో డాక్టర్.వైఎస్సార్ పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం 14 వారాల పాటు నిర్వహిస్తామన్నారు. పొలం బడి ద్వారా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తామన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు తప్పకుండా విత్తన శుద్ధి చేయాలన్నారు. అనంతరం గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రాలను ఏఓ పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ఇద్దరిపై కేసు నమోదు

యాడికి: మండల కేంద్రంలో జరిగిన ఘర్షణకు సంబంధించి ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు.. మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి దేవాలయ సమీపంలో ఉన్న శ్రీరాములు, ఎర్ర కేశవ అన్నదమ్ములు. కొంత కాలంగా యాడికి గ్రామ సమీపంలో తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తి విషయంలో గొడవలు జరుతున్నాయి. ఈక్రమంలో మంగళవారం శ్రీరాములు కుమారులైన శివరామ్, సుధాకర్ ట్రాక్టర్‌తో పొలంలో సేద్యం చేస్తుండగా ఎర్రకేశవ తన కుమారుడు సాయిరాంతో కలసి వారితో వాదనకు దిగారు. మాటామాటా పెరగడంతో ఎర్రకేశవ, సాయిరాం ఇద్దరూ కట్టెలతో కొట్టడంతో శివరాం, ట్రాక్టర్ డ్రైవర్ గోపాల్‌కు గాయాలయ్యాయి. శివరాం ఫిర్యాదు మేరకు ఎర్రకేశవ, సాయిరాంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

మానవత్వం చాటుకున్న బాల్యమిత్రులు


మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న మిత్ర బృందం

గుత్తి: మృతి చెందిన మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవడం ద్వారా బాల్య మిత్రులు మానవత్వం చాటుకున్నారు. వివరాలు..గుత్తి ఆర్ఎస్ పత్తికొండ రోడ్డు సమీపంలో నివాసముండే శేఖర్ కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న బాల్య మిత్రులు, డోన్ ఎంపీఐ క్రాంతికుమార్, మాజీ కౌన్సిలర్ ఎస్ఎస్ పల్లి రమేష్‌యాదవ్, కృష్ణ, ఖాదర్ తదితరులు మంగళవారం శేఖర్ ఇంటి కెళ్లారు. శేఖర్ కుటుంబ సభ్యులకు రూ. 40 వేలు ఆర్థికసాయం అందజేశారు.

జగనన్న సురక్ష పేదలకు వరం


గుత్తిలో సర్టిఫికెట్ అందిస్తున్న చైర్‌పర్సన్ వన్నూర్‌బీ


రాచేపల్లిలో ధ్రువీకరణపత్రం అందిస్తున్న ఎంపీపీ యోగేశ్వరి

గుంతకల్లు రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం పేదప్రజలకు వరం లాంటిదని ఎంపీడీఓ వెంకటరమణప్ప పేర్కొన్నారు. మంగళవారం అయ్యవారుపల్లి, వైటీ.చెరువులో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పలువురికి ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకటలక్ష్మి, సోనియా తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలో నం:3, నం:5 సచివాలయాల్లో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, తహసీల్దార్ అలెగ్జాండర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా సచివాలయాల్లో 907 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సీనియర్ నేత బాలా రమేష్‌బాబు, డీటీ బాలమ్మ, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, సర్పంచు అనూరాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, వార్డు సభ్యుడు తిరుపతి పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీలోని 10వ వార్డు సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 12,88 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్ పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలత, కౌన్సిలర్లు కృపా సుజాత, వాల్మీకి శివరాం, సులోచన, నజీర్, గుత్తి టౌన్ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, సచివాలయ నోడల్ ఆఫీసర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ బీవీ శశికళ, ఈఓ పీ చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్ హాజరై లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుంపల్లి సూరి, నాయకులు హోటల్ శీనా, రఘువీర్, డ్రైవర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

యల్లనూరు: గొడ్డుమర్రి గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచు పెద్ద నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా 275 మందికి ఉచిత సేవలను అందజేశారు. ఎంపీడీఓ వీరరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్వేత, ఏపీఓ షబ్బీర్‌బాషా పాల్గొన్నారు.

నార్పల: మండల కేంద్రంలోని నార్పల–3, గంగనపల్లి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 728 మందికి సర్టిఫికెట్లు అందించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచులు మన్నీల సుప్రియ,కుళ్లాయిరెడ్డి, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంఈఓ క్రిష్ణయ్య, ఈఓఆర్డీ లక్ష్మి నరసింహ పాల్గొన్నారు.

శింగనమల: మండలంలోని రాచేపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ యోగేశ్వరి లబ్ధిదారులకు ధ్రువీకరణ ప్రతాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ సునీత, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్పీ నారాయణ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, డీటీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, సర్పంచ్ శివకృష్ణ 1,879 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈఓపీఆర్డీ నాగేశ్వరశాస్త్రి, ఆర్ఐ శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ మంజునాథరెడ్డి, నాయకులు మల్లీశ్వరెడ్డి, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: పెద్దొడ్డి, తురకపల్లి గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ చిత్రా శ్రీనివా సులు, తహసీల్దార్ మహబూబ్‌బాషా 376 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు లక్ష్మిదేవి, అప్పా వెంకటేష్, విజయలక్ష్మి, సుందరమ్మ, ఎంపీటీసీలు చిన్న వీరన్నగౌడ్, సుమలత, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, సచివాలయాల రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రి: సజ్జలదిన్నె గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ నీరజ, వాల్మీకి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, సూపరింటెండెంట్ వాసుదేవరెడ్డి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

అశ్వత్థంలో నారాయణుడి కల్యాణం

పెద్దపప్పూరు: అశ్వత్థనారాయణ స్వామి క్షేత్రంలో శ్రావణ అధికమాసం మంగళవారం సందర్భంగా స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. అనంతపురానికి చెందిన విజయభాస్కర్ రెడ్డి, శ్రీవాణి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. వేడుకను తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకుడు సుధీర్‌కుమార్ శర్మ, స్థలపురాణం వివరించడంతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం దాతలు విజయభాస్కర్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు సీహెచ్‌సీ అదనపు గదుల ప్రారంభం

శింగనమల: స్థానిక సీహెచ్‌సీలో రూ.2.60 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు గదులను బుధవారం ప్రారంభించనున్నట్లు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్. రమణనాయక్ తెలిపారు. కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, డీసీహెచ్‌ఎస్ కృష్ణవేణి హాజరవుతారన్నారు.